## ఏసీబీ వలలో..పిఠాపురం రూరల్ ఎస్సై

రూ.20,000/- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై గుణశేఖర్




- మిగతా 2 లో..

# ఫంక్షన్ హాల్..
# అక్రమ నిర్మాణం






ఒక ఫ్లోర్‌లోనే ఫంక్షన్ హాలు నిర్మాణానికి అనుమతులు తీసుకున్న ఎల్‌టిపి భరద్వాజ అభినవ్

- అనుమతులు ఒకలా...నిర్మాణం మరోలా
- గ్రౌండ్ ఫ్లోర్‌కే అనుమతులు
- ఫస్ట్, సెకండ్ ఫ్లోర్స్ బరితెగించి అక్రమ నిర్మాణం
- మార్టిగేజ్ చేసి ...యధేచ్ఛగా యాజమాన్యం అక్రమాలు
- లక్షల్లో అధికారులకు లంచాలు...!
- ఆక్యుపెన్సీ లేకుండా ఫైర్, పొల్యూషన్, విద్యుత్ ఎన్‌ఓసిలకు యత్నాలు ...!
- యధేచ్ఛగా చట్టాల ఉల్లంఘన
- ఆలమూరు పంచాయితీ కార్యదర్శి సహకారంతోనే యాజమాన్యం బరితెగింపు
- లక్షల్లో పంచాయితీ కార్యదర్శికి నజరానాలు
- కలెక్టర్ మహేష్ కుమార్ విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్




ఆలమూరులో బరితెగించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్న ఎస్.వి.కన్వెన్షన్

నిన్నమొన్నటివరకూ పల్లెగా విరాజిల్లిన ఆలమూరు గ్రామ పంచాయితీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది..ఇక అభివృద్ధి మూడు పువ్వులు,ఆరుకాయలుగా వర్ధిల్లడమే తరువాయి... అయితే అభివృద్ధి మాటున అక్కడి ప్రజలకు ఒరిగేదేమిటో తెలియదు గానీ ఆ ప్రాంతంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్నవారి పంట పండుతోంది. ఉన్నది లేనట్టు...లేనిది ఉన్నట్టు అంతా కనికట్టు చేసి ఎంచక్కా కాసులు మింగేస్తున్న అక్రమ ఆస్తులు సంపాదిస్తున్న తీరు జనాలకి విస్మయం కలిగిస్తోంది... ఇది ఆలమూరు పంచాయితీలో చోటు చేసుకుంటున్న తంతు.. ఈ పంచాయితీ పరిధిలో పెట్రోల్ బంకు ఆనుకొని సర్వే నెం 381/1, 381/2 లో సుమారు యకరం భూమిలో వినాయక కన్వెన్షన్ హాలు పేరుతో రావడ నరేష్ రాజమహేంద్రవరం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ద్వారా బి.ఎ.నెం. 1194/0141/బి/ ఎఎల్ఎం/ ఆలమూరు/ 2023 ఒకే అంతస్తు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫంక్షన్ హాలు నిర్మాణానికి అనుమతులు పొందారు. డిసెంబర్ 30వ తేదీ 2023వ సంవత్సరంలో మార్టిగేజ్ డీడ్‌నెం.15423/2023గా ఇందులో కొంత విస్తీర్ణాన్ని తనఖాగా యాజమాన్యం రిజిష్ట్రేషన్ చేసియున్నారు. అయితే పంచాయితీ కార్యదర్శికి లంచాలు ఇచ్చి అక్రమంగా రెండవ అంతస్థు తో పాటు కొంతమేర మూడవ అంతస్థును సైతం యాజమాన్యం బరితెగించి నిర్మించారని విశ్వసనీయ సమాచారం. ఈ అవినీతిని నిజం చేస్తూ ఇప్పటి వరకూ కనీసం పంచాయితీ నుంచి అక్రమ నిర్మాణంపై కార్యదర్శి నోటీసులు కూడా ఇవ్వలేదంటే... పంచాయితీలో అవినీతి ఎంతో, ఎన్ని లక్షలు దిగమింగారో అర్ధమవుతుంది. ఆలమూరు గ్రామ పంచాయితీ పరిధిలో బరితెగించి అక్రమంగా నిర్మిస్తున్న వినాయక కన్వెన్షన్ అక్రమాలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

- మిగతా 2 లో..

## ప్రజలకు అండగా ప్రభుత్వం..

**- ఆందోళన పడవద్దు - తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి**

**- ప్రమాదకర రసాయనాల వల్లే వ్యాధులు : ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** మూల కారణం అన్వేషించిప్పుడు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది బిక్కవోలు మండలం, బలబద్రపురం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎటు చూసినా సర్వేలు, వైద్యబృందాలు,అధికారులతో గ్రామంలోని క్యాన్సర్ నిర్ధారణకు చర్యలు కొనసాగుతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గ్రామంలో ప్రకటించి పరిస్థితి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బలబద్రపురం గ్రామ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ప్రభుత్వం అన్నగా ఉంటుందని, ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ ప్రాంతంలో క్యాన్సర్ హిందువులవ్యాప్తి చెందుతుంది అన్న కారణాలపై అన్వేషించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో ఇప్పటివరకు సుమారు 38 కేసులు అనుమానితంగా నమోదయాయని అన్నారు. వాటిలో బ్రెస్ట్ క్యాన్సర్, స్కిన్ క్యాన్సర్, బ్రెయిన్ క్యాన్సర్ ఇలా అనేక రకాల క్యాన్సర్లు గ్రామంలో నమోదయ్యని కలెక్టర్ అన్నారు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నుండి క్యాన్సర్ స్కానింగ్ బస్సు ద్వారా

- తరువాయి 2లో..

## ప్రతి ఎకరాకి సాగునీరు అందాలి

**- అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయంతో పనిచేయాలి**

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** నియోజక వర్గంలో ప్రతిఎకరాకి సాగునీరుఅందించేలా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయం తోపనిచేయాలనిరాష్ట్రకార్మికశాఖమంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు,రైతులతో మంత్రి సమావేశమై రామ చంద్రపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం పంట పొలాలు ఈనిక దశలో ఉన్నాయని.. సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఎకరం కూడా ఎండడానికి వీలు లేదన్నారు. గతంలో డ్రైనేజీలు, కాలువలను పట్టించుకోకపోవడంతో గుర్రపు డెక్కపూడికతో నిండి అధ్వానంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైనేజీలు కాలువలను బాగు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అధికారులు కూడా గతంతో పోలిస్తే ఇప్పుడు మెరుగ్గా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. రైతు 10 వేళ్ళు మట్టిలో పెడితేనే మన 5వేళ్ళు నోట్లోకి వెళ్తాయని గుర్తుచేశారు.
డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధికారులకి రైతులకి మధ్య వారధిలా పని చేయాలన్నారు.

- తరువాయి 2లో..

# ఫంక్షన్ హాల్...అక్రమ నిర్మాణం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**
ఆలమూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి అండదండలతో గ్రామ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయట. అనుమతులు ఒకలా తీసుకున్న నిర్మాణదారులు మరోలా నిర్మాణం సాగిస్తున్నారు. ఆలమూరులోని పెట్రోలు బంకు ఆనుకొని వినాయక కన్వెన్షన్ హాలు పేరుతో గ్రౌండ్ ఫ్లోర్ ఒకే అంతస్థులో ఫంక్షన్ హాలు నిర్మాణానికి రుడా నుంచి అనుమతులు పొందారు. సదరు నిర్మాణదారుడు నిబంధనలను ఉల్లంఘిస్తూ, తీసుకున్న ప్లాన్‌కి వ్యతిరేకంగా బరితెగించి నిర్మాణాలు చేపట్టారు. అడ్డుకోవాల్సిన పంచాయితీ కార్యదర్శి లంచాలు దిగమింగి పూర్తి సహకారం అందించడంతో రెచ్చిపోయి మరీ అక్రమంగా ఫంక్షన్ హాలు నిరిస్తున్నారు. అనుమతులకు మించి అదనంగా రెండు అంతస్థులు నిర్మించారు. మార్టిగేజ్ ఉన్నా అక్రమాలకు దిగారు. ప్లాన్‌కి వ్యతిరేకంగా వంద శాతం అక్రమ నిర్మాణాలు చేస్తే ఆక్యుపెన్సీ రుడా ఇవ్వదు. ఎన్‌ఓసీ ఫంక్షన్ హాలుకి రాదు. రుడా ఎన్‌వోసీ లేకపోతే ఫైర్, పొల్యూషన్, విద్యుత్ అనుమతులు రావు. అడుగడుగునా ఉల్లంఘన చెయ్యాల్సిందే. అయినా ఫంక్షన్ హాలు యాజమాన్యం ఇంతలా బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపట్టినా కనీసం అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

**ఎల్‌టిపి అక్రమాలు...**రుడా లైసెన్స్ టెక్నికల్ పర్సన్ భరద్వాజ్ అభినవ్ వినాయక కన్వెన్షన్‌కి అనుమతులు మంజూరు చేయించారు. ఇతనే ఈ అక్రమ నిర్మాణాన్ని అధికారులతో మాట్లాడి నడిపించినట్లుగా చెబుతున్నారు. పంచాయితీ కార్యదర్శులకు లక్షల్లో నజరానా ఈ ఎల్‌టిపి ద్వారానే అందించినట్లుగా విశ్వసనీయ సమాచారం. ప్లాన్‌కి వ్యతిరేకంగా నిర్మాణాలు జరగకుండా మంత్రి నారాయణ గట్టి చర్యలు చేపట్టారు. ఎల్‌టిపిలపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేసారు మంత్రి నారాయణ. మరి ఈ ఎల్‌టిపిపై ఎటువంటి చర్యలు చేపడతారో చూడాలి.

**మార్టిగేజ్ ఇచ్చినా అక్రమాలు...**రుడా ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపడతామని చెబుతూ... ఫంక్షన్ హాలులో కొంతమేర విస్తీర్ణాన్ని 'రుడా' కి యాజమాన్యం మార్టిగేజ్ చేసారు. మొత్తం నిర్మాణం పూర్తి అయిన తరువాత మార్టిగేజ్ తనఖా రిజిస్ట్రేషన్ నుంచి విడిపించి అప్పుడు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకోవాల్సి వుంటుంది. డిసెంబర్ 30వ తేదీ 2023వ సంవత్సరంలో ఆలమూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 15423/2023గా మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ వ్రాసి ఇచ్చారు. అయినా ప్లాన్‌కి వ్యతిరేకంగా వంద శాతం అక్రమ నిర్మాణం చేపట్టారు. దానివలన మంత్రి నారాయణ తీసుకువచ్చిన జీవో నెం. 20తో ఈ ఫంక్షన్ హాలుకి విద్యుత్, ఫైర్, పొల్యూషన్, పంచాయితీ వాటర్ సప్లైలాంటి పౌరసేవలు అందవు.

**ఫంక్షన్ హాలు పనులు నిలుపుదల చెయ్యాలి..**రుడా నుంచి పొందిన అనుమతులకు పూర్తి భిన్నంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వినాయక కన్వెన్షన్ హాలు నిర్మాణాలను నిలుపుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా అధికారులు కలుగజేసుకుని అవినీతి అధికారుల భరతం పట్టడంతోపాటు, అక్రమంగా కట్టిన నిర్మాణాలను కూల్చివేయాల్సిన అవసరం వుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

**పౌరసేవలు అందకుండా నిలుపుదల చెయ్యాలి...**అవినీతి నుంచి పంచాయితీ కార్యదర్శి ఇప్పటికైనా బయటకు వచ్చి... వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ అక్రమ కట్టడానికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని ప్రజలు చెబుతున్నారు. ఈ ఫంక్షన్ హాల్ కు ఆక్యుపెన్సీ అర్హత లేని కారణంగా, అక్రమ కట్టడం వల్ల విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా ఉండేలా ఎలక్ట్రికల్ డిఈ కి విద్యుత్ సర్వీస్ నిలుపుదల కి లెటర్ వ్రాయడంతోపాటు, ఫైర్, పొల్యూషన్ శాఖలు ఎన్‌వోసీలు మంజూరు చేయకుండా ఆయా శాఖల అధికారులకు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం వుందని ప్రజలు చెబుతున్నారు. అక్రమ కట్టడానికి ప్రోత్సహించిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్ పై చర్యల్లో భాగంగా... రుడాలో అతని లైసెన్స్ రద్దు చేయాలని రుడా విసి కి లెటర్ పంపాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా ఇప్పటికైనా చర్యలు చేపట్టి ఆలమూరు పంచాయితీ కార్యదర్శి అక్రమ కట్టడాలను నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా జిల్లా అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి ఎకరాకి సాగునీరు అందాలి

**మొదటిపేజి తరువాయి**

డిస్ట్రిబ్యూటరీ కమిటీలు క్షేత్రస్థాయిలో ఎక్కడ నీరందడం లేదో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల నుంచి గతంలో ఉన్న సమస్యలను అధిగమించి అందరూ కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఎక్కడో కొన్నిచోట్ల శివారు భూములకు నీరందకపోతే మండలమంతా సాగు నీరందడం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారని అది తగదని హితవు పలికారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు మెరుగ్గా పనిచేస్తున్నాయని.. ఇంకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందించే విధంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డ్రైన్స్ డీఈ పోచరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాజులూరు, రామచంద్రపురం, ఎర్ర పోతవరం, కోటిపల్లి అధ్యక్షులు ఎల్ కృష్ణ చైతన్య, ఎం. సత్యనారాయణ రెడ్డి, ఎన్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజయరామరాజు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తామరపల్లి సచివాలయంలో గ్రామసభ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా సచివాలయం సిబ్బంది వివిధ రకాల సర్వేలు గురించి వివరించారు. అనంతరం ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం మాట్లాడుతూ సిబ్బంది చేసే వివిధ రకాల సర్వేలు పూర్తిగా ఆన్లైన్ లో ఉన్నాయని, పంచాయతీ గ్రామాల్లో కొన్ని సిగ్నల్ లేని గ్రామాలు ఉన్నాయని, గ్రామాల్లో ప్రజలను ఈ సర్వే లు పరంగా ఎండలకు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా సిగ్నల్ పడే చోటుకు తీసుకు రావొద్దని, కావాలిస్తే మీరు ఉన్నతాధికారులతో మాట్లాడి ఏజెన్సీ గ్రామాలలో ఆన్లైన్‌కి బదులు ఆఫ్ లైన్ సదుపాయం కల్పించాలని, ఈవిషయం అధికారులకు తెలియపర్చాలని సూచించారు. ప్రతి ఇంటిలో కనీస వసతులు ఉన్నాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తిఅయినా ఇంకా ఆన్లైన్ వ్యవస్థ లో ఏదైనా దరఖాస్తు పెట్టాలన్నా ఓపెన్ కావడం లేదని తెలియపరుస్తున్నారన్నారు. అలాగే మరుగుదొడ్లు లేక చాలామంది గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈవిషయం మినిట్స్ బుక్‌లో రాసి ఉన్నతాధికారులు దృష్టిలో పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సోదే చిట్టిదొర, పంచాయతీ కార్యదర్శి భారతి, పీసా ఉపాధ్యక్షులు వేమన్న, కార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం అని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం మదీనా మసీద్,కొత్తూరునందు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈసందర్భం గా కొండబాబు మాట్లాడుతూ మైనార్టీ కుటుంబాల ఆర్థిక తోడ్పాటుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మసీదుల నిర్మాణానికి నిధులు కేటాయింపు,మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అందించడం జరిగిందని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ ఇతరులకు సాయం చేస్తూ పండుగ జరుపుకుంటారని,ఆఅల్లా ఆశీస్సులతో ప్రతిఇంట సుఖ సంతోషాలు కలగజేయాలని ఆఅల్లాను కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు షరీఫ్ కుతుబ్దిన్, అబ్దుల్ రహమాన్ ఖాన్, హాజి ఎస్.కె అహ్మద్, ఎస్కె రహీం,ఎండి ఖాన్, బాక్సర్, ఎంఎ తాజుద్దీన్, ఎం.ఏ బేగ్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో... పిఠాపురం రూరల్ ఎస్సై

**- రూ. 20,000/- లంచం తీసుకుంటూ**
**ఏసీబీకి చిక్కిన ఎస్సై గుణశేఖర్**

**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** రూ. 20,000/- లంచం తీసుకుంటూ పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనువారు నుండి రూ. 20,000 లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై ఎల్. గుణశేఖర్ మరియు అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులకు చిక్కారు. అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో... ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేయగా లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై గుణశేఖర్ అధికారులకు పట్టుబడ్డారు. జరిగిన సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

## ప్రజలకు అండగా ప్రభుత్వం..

**మొదటిపేజి తరువాయి**

నిర్ధారణ పరీక్షలు, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ నుండి ప్రొఫెసర్స్ బృందం సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. 33 టీమ్స్ గ్రామంలో ఫామ్ చేసామని హెూలీ బాబా క్యాన్సర్ రీసెర్చ్ టీం కూడా ఇక్కడే ఉన్నారని, అవసరమైతే వారియర్స్ కూడా తీసుకుంటామని అన్నారు. అనంతర స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు కలిసిత రసాయనాల వల్లే ఈవ్యాధి బారిన పడుతున్నారని ప్రతి ఇంటి నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించి టెస్టులు నిర్వహించాలని, 3నెలల తరవాత కూడా ఇప్పుడు టెస్టుల చేసిన వారికి మళ్ళీ చేస్తే కానీ క్యాన్సర్ నిర్ధారణ అవ్వదని అన్నారు.

పూణే నుండి సైంటిస్ట్ లు జల కాలుష్యం,వాయు కాలుష్యం సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తా రని, రాత్రి సమయంలో పోలీయూటెడ్ గ్యాస్ వదలడం వల్ల రైతుల పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారనీ, డోర్ టూ డోర్ విచారణ చెయ్యాలనీ అన్నారు. అనుమానం ఉన్న వారిని మాత్రమే కాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. అక్కడికి విచ్చేసిన జిల్లా కోర్టు జడ్జి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా న్యాయ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

## ఏలేశ్వరంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక సిహెచ్‌సి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సైలజ మాట్లాడుతూ క్షయ వ్యాధి గ్రస్తుల పట్ల ఉదసీనతగా ఉండాలని వ్యాధి యొక్క లక్షణంలు, నివారణ గురించి తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బొదిరెడ్డి గోపి ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ వాగు రాజేష్, క్షయ వ్యాధి సూపర్వైజర్ అనిల్ కుమార్, మూడి నరసయ్య, జొన్నాడ వీరబాబు, కొనాల వెంకట రమణ, ఆసుపత్రి ఫీల్డ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరికి ప్రతిరూపంగా ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు

**- 13 నెలల జీతాలు పెండింగ్‌తో దిక్కుతోచని స్థితిలో ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు**
**- జీతాలు ఇవ్వడానికి లేని బడ్జెట్ శిక్షణలకు ఎలా వస్తుంది**
**- 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలా**
**- అప్పుచేసైనా సరే నవధాన్యాల కిట్ ఇవ్వాలని అధికారుల ఒత్తిడి**




**పెరవలి,మేజర్‌న్యూస్ :** వెట్టి చాకిరికి ప్రతిరూపంగా తాము తమబ్రతుకులు తయారయ్యాయని ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. 13 నెలలుగా జీతాలులేని ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు, యూనిట్ ఇన్చార్జులు, డివిజన్ ఇన్చార్జిలు తమ కుటుంబాలను పోషించుకునేదెలా అని ప్రశ్నించారు. జీతాలు ఇవ్వడానికి లేని బడ్జెట్ శిక్షణలకు ఎలావస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలా తమ పరిస్థితి ఉందని తమ బతుకులు మారేది ఎప్పుడు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సాంకేతిక శిక్షణ పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేశారని అనేక ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు అతిథి గృహాలు ఉండగా ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లకు ఇటీవలే రాజమండ్రిలో ఒక ప్రైవేట్ లాడ్జ్ లో ఏసీ హాలు, ఏసీ రూములతో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒకవైపు సిబ్బంది మరియు వారిపై ఆధారపడి కుటుంబ సభ్యులు జీతాలు లేక నకనకలాడుతుంటే అధికారులు శిక్షణా కార్యక్రమం పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు కానీ తమకు జీతాలు సక్రమంగా ఇవ్వట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2016 లో ప్రారంభించిన (ఇంటర్నల్ క్రాఫ్ రిసోర్స్ పర్సన్)ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు నియామకం జరిగి 10 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ తమ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారయ్యిందని గత పది సంవత్సరాలుగా రూ 5,000 లు జీతం, ఫోన్ రీఛార్జి 1,000, పెట్రోల్ అలవెన్స్ 1,500 మొత్తం రూ. 7,500లు ఇస్తూ తమను పెట్టి చాకిరీ చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన ఒకవైపు 13 నెలలుగా జీతాలు రాని ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లను ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్ కొరకు అప్పుచేసి పెట్టుబడి పెట్టి నవధాన్యాలు రైతులకు అందించమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాలంటీర్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పెట్టడానికి సొమ్ములు లేకపోతే డ్వాక్రా రుణాలు తీసుకుని అయినా సరే నవధాన్యాలు పిఎం డిఎస్ కిట్ లు 30 రకాల విత్తనాలను కిట్లుగా తయారుచేసి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రైతులకు అందించమని వీరిపై ఒత్తిడి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకునే అధికారులకు లేని బాధ్యత 13 నెలలుగా జీతాలు లేని వాలంటీర్లైన తమపై మోపుతున్నారని వారువాపోతున్నారు. ఒకవైపు డ్రోన్ లద్వారా కషాయాలు ద్రావణాలు పిచికారి చేయించాలని ప్రతి రైతును ఒప్పించాలని తమకు టార్గెట్లు ఇస్తూ తమను మానసికంగా వేధిస్తున్న అధికారులు ఇప్పుడు అప్పులు చేసి నవధాన్యాలతో కూడిన 30 రకాల చిరుధాన్యాలను కిట్లుగా తయారుచేసి రైతులకు ఇవ్వమనటం ఎంతవరకు సబబు అని వాటికొరకు అప్పులు చేస్తే తాము ఆ అప్పు తీర్చేదెలా తమ కుటుంబాలను పోషించుకునేదెలా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో వ్యవసాయ శాఖ ద్వారా నవధాన్యాలు టార్పాలిన్లు వ్యవసాయదారులకు సబ్సిడీ రేట్లపై ఇచ్చేవారని అదేవిధంగా ఇప్పుడు ప్రభుత్వం ద్వారా ఈ కిట్లు వాటికి సంబంధించిన విత్తనాలు తమకు అందిస్తే తాము క్షేత్రస్థాయిలో వ్యవసాయదారులకు అందించి అధికారుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయగలమని అంతేగాని తాము అప్పు చేసి ఈ కిట్లను సరఫరా చేయలేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను గుర్తించే సర్వేను కూడా తమకే అప్పగించారని నామమాత్రం గౌరవ వేతనంతో తమను వెట్టిచాకిరీ చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పని గంటలు నిర్ధారించడానికి ఉదయం సాయంత్రం లింక్ ద్వారాఅటెండెన్స్ వేయమంటున్నారని ఎనిమిది గంటలు పని చేయాలని నిర్ధారించిన అధికారులు తమకు కనీస వేతనం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలని తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడకుండా తమను మనుషులుగా గుర్తించి తమకు కనీస వేతనం, వేతనంతో కూడిన సెలవుల సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకృతి వ్యవసాయ వాలంటీర్ల గోడు పట్టించుకుని వారికి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# పి4తో ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి

**- అత్యంత వెనుకబడ్డ కుటుంబాలను ప్రగతి వైపు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- పేదరిక నిర్మూలన పి4 గ్రామ సభలలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20% కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, మరియు ప్రగతి వైపు నడిపించేందుకు పేదరిక నిర్మూలన పి4 అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యంతో సంఘాలకు సాధికారత కల్పించి, మెరుగైన భవిష్యత్తు నిర్మించడమే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కొండబాబు పేర్కొన్నారు. ఉదయం సంజయనగర్ రెవెన్యూ కాలనీ నందు 4 నుండి 13 డివిజన్లు జగన్నాథపురం చర్చిస్కర్ గ్రౌండ్ నందు 14 నుండి 26 డివిజన్లు, సాయంత్రం మెక్లారిన్ స్కూల్ నందు 27 నుండి 37 డివిజన్లు, కొండయ్యపాలెం మున్సిపల్ స్కూల్ నందు 38 నుండి 46 డివిజన్లు గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మా తెలుగు తల్లి గీతాన్ని ఆలపించి, శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20% కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, మరియు ప్రగతి వైపు నడిపించేందుకు రూపొందించబడినదే పి4 అని, వెనుకబడిన కుటుంబాలను ప్రత్యక్షంగా వారికి మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం, మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించే మార్గాలను ఏర్పాటు చేసి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తాయిని, పి4 కేవలం దాతృత్వానికి పరిమితం కాకుండా, దీర్ఘకాలిక సాధికారత మరియు భాగస్వామ్య సంపన్నత అనే లక్ష్యాలను నెరవేర్చే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవహరించి, సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సహాయం చేసుకునే విధంగా ఒక స్వయం-నిర్వహణ సామర్థ్యం కలిగిన వ్యవస్థను నిర్మించడానికి సహకరిస్తుందని, ప్రజల అవసరాలను తీర్చడం, భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మరియు స్పష్టమైన ఫలితాలను సాధించడం లక్ష్యంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసనమండిలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ పేదరిక రహిత సమాజం సాధించడానికి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, దీపం, ఎన్టీఆర్ వైద్య సేవ లాంటి ప్రభుత్వ పథకాలతో పాటు సమాజంలో ఉన్న సంపన్న వర్గాలు మరియు ప్రవాస ఆంధ్రుల సహాయ సహకారాలతో సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలను పేదరిక్కాన్ని అధిగమించడానికి పి4 కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఆరోగ్య, సంపన్న, సంతోష ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, కార్పొరేషన్ అదనపు కమిషనర్ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, సెక్రెటరీ శ్రీకాంత్, టిపిఆర్‌వో శైలజ, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ఇఫ్తార్ విందు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ మరియు పీజీ విద్యార్థుల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఘనంగా జరిగిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య కళాశాలలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తి ప్రపత్తులతో ఉపవాస దీక్షను నిర్వహిస్తారని, ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం నీటిని కూడా తీసుకోకుండా కఠోరమైన దీక్షను "ఇఫ్తార్" (ఆహారం) ద్వారా ముగిస్తారని తెలిపారు. అత్యంత పవిత్రమైన ఈమాసంలో ముస్లిం సోదరులతో కలిపి ఈ ఇఫ్తార్ విందుకు పాల్గొనటం ఆనందదాయకమని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆదిత్య కళాశాలలోని ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దిన్ మాట్లాడుతూ ఇస్లాం' అంటే 'శాంతికి ప్రతీక అని, ముస్లిం సాంప్రదాయ పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాసాన్ని ఏ విధంగా ముగిస్తారో ఆయన తెలిపారు. విచ్చేసిన అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదిత్య కళాశాలలో అన్ని పండుగలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందని, అన్ని కులమతాలకు పెద్ద పీట వేసే మన భారతదేశ జాతీయ సమైక్యత ఈపండుగల ద్వారా మరింత పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా ముస్లిం అధ్యాపకులకు, విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. బ్యులా,వైస్ ప్రిన్సిపాల్స్ జి. సత్య, జె. గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి. తేజేశ్వరరావు, శాఖాధిపతులు పి. గంగాధర్,డాక్టర్ అలీ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసేకరణ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** వివిధ ప్రాజెక్టులు నివేశన స్థలాల భూసేకరణకు సంబంధించి మార్కెట్ విలువలపై వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి తగు న్యాయం చేకూర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి సబ్ రిజిస్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు రామచంద్రపురం డివిజన్ సంబంధించి, భూముల మార్కెట్ విలువల డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, మండ పేట రామచంద్రపురం సబ్ రిజిస్ట్రర్లు, రెవెన్యూ అధికారులతో భూసేకర ణకు సంబంధించి భూములు కోల్పోయినవారి నుండి వస్తున్న మార్కెట్ విలువలపై వస్తున్న ఫిర్యాదులపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె ఇటీవల మండపేట రామచంద్రపురం మండలాలలో రెండు ఫిర్యాదులు అందాయని, వీటి పరిష్కారానికి అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో డి. అఖిల, మార్కెట్ విలువల డిఐజి వెంకట భీమేశ్వరరావు, మార్కెట్ విలువల ఆడిటర్ జే.వి.యన్. జయలక్ష్మి, మండపేట సబ్ రిజిస్టర్ కె.వి.ఎస్.కుమార్, రామచంద్రపురం సబ్ రిజిస్టర్ టీవీఎస్ శ్రీనివాసరావు, తాసిల్దార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమన్వయ భాగస్వామ్యంతోనే క్షయ నివారణ



అమలాపురం, మేజర్ న్యూస్ : అందరి సమన్వయ భాగస్వామ్యంతో క్షయ నివారణ చర్యలు బలోపేతం చేస్తూ క్షయకు చరమగీతం పాడి క్షయ కానరాని ప్రపంచాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం కలెక్టరేట్ నందు ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ముందుగా గోడపత్రికను ఆయన ఆవిష్కరించే మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకడంతో కలిగే ప్రమాదకర అంటువ్యాధన్నారు. క్షయవ్యాధిని నయం చేయడానికి, నివారించడానికి వీలు ఉన్నప్పటికీ అవగాహన లోపంతో ప్రపంచవ్యాప్తంగా అనేక నిండు ప్రాణాలు గాల్లో కలుస్తు న్నాయన్నారు. ఇలాంటి తీవ్ర పరిణామాలకు కారణమవుతున్న క్షయ పట్ల పూర్తి అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 24 మార్చిన ప్రపంచ క్షయ దినం నిర్వహించడం జరుగుతోందని, 2025 ప్రపంచ టీబీ దినో త్సవాన్ని "అవును ! టి బీని అంతం చేయవచ్చుననే" ఇతి వృత్తంతో అంకితభావం, పెట్టుబడులు, కార్యాచ రణ అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేశారన్నారు.క్షయ వ్యాధి గ్రస్తుల్లో దగ్గు, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, అలసట, జ్వరం, రాత్రి చెమట పట్టడం, అతి వణుకు లాంటి లక్షణాలు కనిపిస్తాయనీ. క్షయ నివారణ మార్గాల్లో వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గి నపుడు నోటిని కండువా కప్పుకోవడం, చేతులను తరుచుగా శుభ్రం చేసు కోవడం, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, సరైన వైద్య చికిత్స పొందడం, పోష కాహారం తీసుకోవడం, సరిగ్గా నిద్ర పోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఇలాంటి ప్రమాదకర వ్యాధికి సరైన చికిత్స ఉందని, నివారణ మార్గాలు పాటించాలన్నారు. జిల్లాలో ఏడు ట్రీట్మెంట్ యూనిట్లు, అదే విధంగా 23 నాట్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ ఏడాదిలో 11,677 అను మానిత కేసులను పరీక్షించి 223 మందికి క్షయవ్యాధి ఉన్నట్లు గుర్తించామన్నారు. మొండి వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు రూ 1000 లు భృతిని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి టీవీ ముక్త అభియాన్, టీవీ ముక్త పంచాయత్ క్రింద వ్యా ధిగ్రస్తులకు సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాదం ప్రాణాంతకం అయినప్పటికీ జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమేనని తెలిపారు. వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ప్రాణం మీదకు తెచ్చుకోకుండా నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. క్షయ రోగం ప్రధానంగా ఊపిరితిత్తులను దెబ్బ తీస్తుందన్నారు మెదడు, వెన్నుపూస, జీర్ణాశయం, కిడ్నీలకు సోకకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఊపిరితిత్తులకు టీబీ గాలి ద్వారా సోకుతుందన్నారు హైరిస్క్ టీబీ బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో ఉంటుందని; హెచ్ఐవి, డయా బెటిక్, డయాలసిస్ రోగులు, అవయవ మార్పిడి చేసుకున్న, కేన్సర్ రోగులు, హెల్త్ కేర్ వర్కర్స్, టీబీ. ఉన్న వ్యక్తులకు అతి దగ్గరగా ఉండే వాళ్లలో హైరిస్క్ టీబీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.స్థానిక ఏరియా ఆసుపత్రి నందు నిర్వ హించిన సభలో జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలి కంగా విపరీత దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం, చెమట పోయడం, బరువుతో పాటు ఆకలి. తగ్గడం, అరుదుగా రక్త వాంతులు, మందులకు స్పందిం చకపోవడం వంటివి కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసు కోవాలన్నారు. వైద్యులు ఛాతీ ఎక్స్రే, కళ్లె పరీక్షలు చేస్తారన్నారు. టీబీ సోకినవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గాలి వెలుతురు ఉన్న గదిలో ఉండాలని, దగ్గినప్పుడు రుమాలు కాని, టిష్యు పేపర్ కాని, చెయ్యి కాని అడ్డు పెట్టి దగ్గాలన్నారు. అన్ని ప్రభుత్వ వైద్య శాలల్లో క్షయ వ్యాధికి డాట్ సెంటర్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్రావు, డాక్టర్ సుమలత, ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ జాన్ లెవీ, టీబీ కోఆర్డినేటర్ ఫిజికల్ పాల్గొన్నారు.

# రెవెన్యూ క్రికెట్ ప్రీమియర్ లీగ్ విన్నర్స్ కలెక్టరేట్ బృందం



అమలాపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలలో కలెక్టరేట్ బృందం విన్నర్ గా నిలవగా స్థానిక అమలాపురం డివిజన్ బృందం రన్నర్గా ఎంపి కైందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్ఓ బివిఎ అండ్ రాజ కుమారి కలెక్టరేట్ పరిపా లనాధికారి కదలి కాశీ విశ్వేశ్వర రావులు పర్యవేక్షణ లో క్రీడలు ఉత్సాహపరితంగా స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు మూడు రోజులపాటు నిర్వ హించారన్నారు. విన్నర్స్ రన్నర్స్ బృందాలకు షీల్డ్ లను జిల్లా కలెక్టర్ జిల్లాజాయింట్ కలెక్టర్ టి నిషాంతి బహుకరించారు. ఈ క్రీడలకు వ్యాఖ్యాతగా ఎస్పీ భరత్ వ్యవహరించారన్నారు. రెవెన్యూ ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో క్రికెట్ క్రీడలో పాల్గొని ప్రతిభను చాటారన్నారు. భవిష్యత్తులో మరింత పోటీ తత్వంతో క్రీడలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలు మూలంగా విధి నిర్వహణలో ఉన్న మానసిక ఒత్తిడిని అధిగమించి మానసిక ఉల్లాసాన్ని పొందడం జరుగుతుందన్నారు. అదేవిధంగా క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని చాటుకోవడానికి చక్కటి వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు నాందన్నారు. కలెక్టరేట్ బృందానికి కెప్టెన్గా కలెక్టరేట్ ఉద్యోగి కిషోర్ వ్యవహరించగా అమలాపురం డివిజన్ బృందంకు కెప్టెన్గా శివ వ్యవహరించా రన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్గా కిరణ్ వ్యవహరించగా బెస్ట్ బౌలర్గా కృపా పాల్ గుర్తింపు పొం దారన్నారు. విన్నర్స్ బృందంలో కిరణ్, శేషు, సుధీర్ కుమార్ లు, రన్నర్స్ బృందంలో శివ, యాకూబ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.×

# మత్స్యకారులకు జీవనోపాధుల కల్పన ద్వారా భరోసా కల్పించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ జిల్లాలో మత్స్యకారుల జీవనోపాధుల కల్పన ద్వారా భరోసా కల్పించాలని జిల్లా స్థాయి అమలు కమిటీ సభ్యులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి మత్స్య కార కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి జాతీయ హరిత ట్రిబ్యు నల్ నిబంధనలను ఉల్లంగించిన ఆక్వా చెరువులు ధ్వంసం, మత్స్య సంపద యోజన ద్వారా మత్స్యకారుల అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలపై, మరియు ఆక్వా జోనేషన్ కార్యక లాపాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య కారులకు మెరుగైన జీవ నోపాధి అవకాశాల కోసం సుస్థిరమైన చర్యలు తీసు కోవాలన్నారు మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రత కల్పించే దిశగా కమిటీ ప్రోత్సా హాన్ని అందిం చాలన్నారు సముద్రంలో వేటకు వెళ్లే బోట్ కు ట్రాన్స్ పాండర్స్ బిగిస్తే చేపలు ఎక్కడ ఉన్నదీ, తుపానుల తీవ్రత, అకాల వర్షాలు తెలుస్తాయని, భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాన్ని అందించేలా పాటుపడాలన్నారు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా 63 ట్రాన్స్పాండర్స్, ఒక ఇన్సులేటెడ్ వాహనం, రీసైకిల్ వెంటిలేటర్ ఆక్వా కల్చర్ సిస్టం రెండు, ప్రతి పాదనలకు సభ్యుల అనుమతితో ఆమోదం తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో గరిష్ట స్థాయిలో మత్స్య సంపద తీసుకొచ్చిన దిశగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధన ఉల్లంగించిన ఆక్వా రైతులకు అందరూ పేదవారిని ఆలోచించి జరిమానా విధం చాలని కమిటీ సభ్యులు సూచించగా మరల చెరువులను పునరుద్ధరిస్తే మాత్రం క్రిమినల్ కేసులు బనా యిస్తామని ఆమె స్పష్టం చేశారు. సముద్ర తీరానికి 200 మీటర్లు పరిధిలో ఉన్న చెరువులన్నిటిని సిఆర్జెడ్ నిబంధనలు మేరకు తప్పనిసరిగా తొలగించాలని, 200 నుండి 500 మీటర్ల మధ్య ఉన్న చెరువుల జిరాయితీ భూములకు మాత్రం ఏప్రిల్ 20 లోగా అనుమతులు తెచ్చు కుంటే వాటిని కొనసాగించడం జరుగుతుంద న్నారు. తుమ్మలపల్లి ఆక్వా చెరువుల సమస్యలపై కమిటీ సభ్యులతో ఆమె చర్చించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, మత్స్యశాఖ జిల్లా అధికారి ఎన్.శ్రీనివాసరావు, ఎల్డీఎం కేశవ వర్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, జల వనరుల శాఖ ఈఈ డి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, మత్స్యకార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరప ఏఎంసీ చైర్మన్గా ముద్రగడ రమేష్



**కరప, మేజర్ న్యూస్ :** కరప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్గా మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు ముద్రగడ రమేష్ నియమితులయ్యారు. సోమవారం గుడారిగుంటలోని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసం వద్ద కరప మండల నాయకుల సమక్షంలో ఏఎంసీ చైర్మన్ పదవికి ముద్రగడ రమేష్, నున్న గణేష్ నాయుడు పోటీ పడగా ఎమ్మెల్యే నానాజీ డ్రా తీసి చైర్మన్ ను నిర్ణయించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడం, సభ్యత్వాలు నమోదులో తనదైన ప్రతిభను కనబరచడం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చేదోడువాదోడుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ కే చైర్మన్ పదవి దక్కిందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ కమిటీ ఏర్పడినప్పటి నుంచి మండలంలోని వివిధ గ్రామాల వారే చైర్మన్లుగా పనిచేశారు. తొలిసారిగా మండల కేంద్రం కరప గ్రామానికి చైర్మన్ పదవి దక్కింది. జనసేన పార్టీ నాయకుడిగానే కాక అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ నియామకం పట్ల పార్టీ నాయకులేగాక వివిధ పార్టీల నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు, కరప గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# టిబి ఓడిపోతుంది - దేశం గెలుస్తుంది

**- టిబి అరికట్టడం మనందరి బాధ్యత**

**- ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు సతీష్రెడ్డి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాది నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సతీష్రెడ్డి మాట్లాడుతూ రెండు వారాలు, దగ్గు, జ్వరం, బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉన్నప్పుడు క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించి, వెంటనే కళ్లె పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పూర్తి అయ్యేంతవరకు మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు రోగికి పౌష్ఠికాహారం నిమిత్తం నెలకు రూ.వెయ్యి చొప్పున రోగి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మనదేశంలో 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యం విజయవంతం అయ్యేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

టిబి రోగి క్రమం తప్పకుండా సక్రమంగా మందులు వాడితే వ్యాధి నయమవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్లో ని-క్షయమిత్రలుగా చేరి ఒక టిబి వ్యాధిగ్రస్తునికి నెలకు రూ.500లో ఫుడ్ బాస్కెట్ తయారుచేసి కనీసం ఆరు నెలల పాటు రోగికి అందించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి, ఇళ్లల్లో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని, మంచి పోషకాహారం తీసుకుని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని ఆయన సూచించారు. టిబి వ్యాధని తరిమిగొడదాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.శ్రీవిద్య, హెడ్ సిస్టర్ రమాదేవి, టిబి సిబ్బంది ఎన్.వి.రమణ, ఎస్ఐఎస్, వై.ఆర్.సి.రావు, జిటి గంగాభవాని, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, రాజా, పిపియూనిట్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీ





– జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఐటీడీఏ పీవో అపూర్వ భరత్

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ చింతూరు ఐటీడీఏ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ క్షయ వ్యాధి లక్షణాలు, క్షయ వ్యాధి వ్యాపించడానికి గల కారణాలు ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ 1982 మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయవ్యాధి కారక సూక్ష్మక్రిములను (మైకో బ్యాక్టీరియం టూబరి క్లోసిన్) మొదటిసారి కనుగొన్నట్లుగా తెలియజేశారు. క్షయ ప్రాణాంతకమైన వ్యాధి అయినప్పటికీ ఆదిలోనే నివారించవచ్చుని, వ్యాధిని ఎదుర్కోవడానికి నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, అలసట, బరువు తగ్గటం మొదలగు లక్షణాలు ఉన్నవారిని క్షేత్రస్థాయిలో మహిళా ఆరోగ్య మరియు ఆశ కార్యకర్తలు వెంటనే గుర్తించి పీహెచ్సీసికి తీసుకొని వచ్చి తెమడ పరీక్ష చేయించి వెంటనే మందులు వాడించాలని తెలియజేశారు. క్షయ వ్యాధిని సమాజం నుండి నిర్మూలించడానికి ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. క్షయ అంటే క్షీణించడమని, దాని పట్ల ప్రజల్లో అవగాహన వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలో జనవరి 2025 నుండి ఇప్పటివరకు 36 క్షయ వ్యాధి కేసులు నమోదు అయ్యాయని, క్షయ వ్యాధితో బాధపడే ప్రతి వ్యక్తికి పోషకాహార నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వారి యొక్క బ్యాంక్ అకౌంట్‌లో డిబిటి పద్ధతి ద్వారా లబ్ధిదారు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా.పుల్లయ్య, ఆరోగ్యశాఖ అధికారి, డా.శ్రీనివాస్ మూర్తి, డివిజన్ టిబి ప్రోగ్రాం పర్యవేక్షణ వైద్యాధికారి డా.నిఖిల్, డా.రామాంజనేయులు, ఎస్‌టిఎస్ మానే రాంప్రసాద్, తులసి పాక పిహెచ్సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, కేజీబీవీ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కె.భవ్యకి జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.భవ్య సిద్ధాంత వ్యాసం "పవర్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ఇన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ కంటైనింగ్ డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ రీసోర్సెస్' జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. కె.భవ్య తనసిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.వి.వి.రామారావు మరియు గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎల్.రవి శ్రీనివాస్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం బస్ డిపోకు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను సాలూరు,భద్రాచలం రూటుకు కేటాయించారని తెలిపారు.

అలాగే త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, నందం సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం మండలం ఎఫ్.కె పాలెం–విరవాడ గ్రామాల మధ్యలో ఉన్న సుమారు 100 ఎకరాల పాపిడి దొడ్డు చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతుండడంపై ఎఫ్.కె. పాలెం గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరుతూ... సోమవారం జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి కు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు ముమ్మిడి వెంకన్న బాబు, మలిరెడ్డి పల్లపు రాజా, ముమ్మిడి వీరబాబు, రామిరెడ్డి శ్రీను, ముమ్మిడి తాతికొండ తదితరులు మాట్లాడుతూ... పాపిడి దొడ్డి చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు ఇటుక బట్టీల యజమానులు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా మట్టి అక్రమంగా తవ్వి తరలించడానికి తీసుకొచ్చిన జెసిబి, లారీలను ఆదివారం అడ్డుకున్నామన్నారు. అనేకమంది రైతాంగానికి పుష్కలంగా సాగు నీరు అందిస్తున్న ఈ చెరువులో మట్టి తవ్వకాలు చేపడితే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. సాగునీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో నీటి ఎద్దడి ఏర్పడి రైతాంగానికి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు ఈ చెరువులో తవ్వకాలు జరిపారని, ఇప్పుడు మరోసారి అక్రమ తవ్వకాలు చేపడితే పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. గతంలో తవ్వకాలు జరపగా అనేక పశువులు మృత్యువాత పడ్డాయి అన్నారు. మనుషులు కూడా ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అనుమతులు లేకుండా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఇటువంటి అక్రమ తవ్వకాలు ఏమిటని, ఈ సందర్భంగా రైతులు ప్రశ్నించారు. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళతామని తెలిపారు. అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టులో కేసు వేస్తామని తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ మల్లిబాబు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని సోమవారం కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు దంపతులు శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ,ఎన్.వి.శాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## వరద సహాయక కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన వరద సహాయక కిట్లను వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితులలో ఈ కిట్ల ద్వారా సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కిట్లను వినియోగించుకునేలా ఏర్పాటు చేసిన పారా సంస్థను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, ధరణాల రామకృష్ణ, మైగపుల గురవయ్య మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల విధివిధానాలపై అవగాహన



**ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** ముమ్మిడివరం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు గురించి మరియు ప్రభుత్వ పథకాల విధివిధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని బ్యాంకు నుండి రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం చాలా రకాలైన పథకాలను కల్పిస్తుందని దీనికి బ్యాంక్ వారికి ఎటువంటి గ్యారెంటీ లేకుండా కేంద్ర ప్రభుత్వమే ఐదు కోట్ల వరకు క్రెడిట్ గ్యారెంటీ ఇస్తుందని తద్వారా ఎవరైనా వ్యక్తిగత రుణాలను పొందుటకు గాను జిల్లా పరిశ్రమల శాఖను సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని మాధురి, కో–ఆర్డినేటర్ వెంకట్ ఎంఎస్ఎఫ్ఈ ఫ్యాకల్టీ గణేష్, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ రూ.19.30 లక్షలు పంపిణీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** బాధితులకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్ 22 మంది లబ్ధిదారులకు రూ.19.30 లక్షలు చెక్కులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పంపిణీ చేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి విడుదలైన చెక్కులను బాధితులకు సోమవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ వైద్యం నిమిత్తం అవసరార్థులకు అందించే సాయం అత్యంత విలువైనదని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో ఇదివరకు ఎక్కువగా సీఎం సహాయ నిధి పొందినట్టు లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటివరకు 30 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయలు అందించినట్లు వెల్లడించారు. కాగా రంపచోడవరం నియోజకవర్గంలో రాజవొమ్మంగి, దేవీపట్నం, రంపచోడవరం, చింతూరు, ఎటపాక, విఆర్ పురం, కూనవరం మండలాలు పరిధిలో 22 మంది లబ్ధిదారులకు 19.30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, తెలుగుదేశం పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు పాము అర్జున్, పల్లాల వెంకటరమణారెడ్డి, కారం సురేష్ బాబు, మర్రిశెట్ల వెంకటేశ్వరరావు, గురుకు శేషు కుమార్, జర్తా వెంకటరమణారెడ్డి, పెంటపాటి అనంత మోహన్, అడబాల బాపిరాజు, నిరంజని దేవి, గణజాల తాతారావు, షేక్ సుభానీ, బిశెట్టి అప్పాజీ, కిలారి వెంకన్న, రాంబాబు, సన్యాసి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, అబ్బులు, మాగాపు బాబూరావు, పండు, ఆదినారాయణ, వీరబాబు పాల్గొన్నారు.

## 'వికాస' జాబ్ మేళాను సందర్శించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వికాస సంస్థ ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళా ను సందర్శించిన సందర్భంగా జాబ్ మేళాలో ఏ విధంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు, జాబ్ మేళాలో వసతులు తదితర వాటిని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పరిశీలించారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఉన్న వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించామని, ఈ మేళా ద్వారా సుమారు 1200 మందికి హాజరు కాగా 125 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ఈ ఉద్యోగ మేళా రేపు మంగళ వారం కూడా వికాస కార్యాలయంలో ఉదయం 9.00 గంటల నుండి కొనసాగుతుందని, యువతీ యువకులు ఇంట్లో ఉండి పనిచేసుకునే వర్క్ ఫ్రం హోమ్ విధానంలో, గూగుల్ సంస్థ తరపున పనిచేస్తున్న వర్ట్యూసా సంస్థ కంటెంట్ అనలిస్ట్ ఉద్యోగాలకు వాకిన్ డ్రైవ్ నియామకాలు జరుపుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిగ్రీలలో పాసైన వారందరూ ఈ ఎంపికకు హాజరు కావచ్చునని, 2.11 నుండి 3.2 లక్షలు వార్షిక వేతనం ఉంటుందని, తగు శిక్షణ కల్పించి లాప్ టాప్ కూడా కంపెనీ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన



పూర్తి వివరాల కొరకు 7799376111, 7799376444 ఫోన్ నెంబర్లను సంప్రదించ వచ్చునన్నారు. జిల్లాలో అర్హులైన యువత అందరూ తగువిధంగా ప్రిపేర్ అయ్యి వాకిన్ డ్రైవ్‌కు హాజరై కావడం ద్వారా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో వికాస పిడి కె.లచ్చారావు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది రౌడీ షీటర్లపై సత్ప్రవర్తన కోసం బౌండ్ ఓవర్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ వారు ఎక్కడ ఎటువంటి రౌడీయిజం గాని, రిఫ్ఫ్ రాఫ్ఫ్ గా తిరిగే వారిమీద, అక్రమ బలవంత, నిర్బంధ వసూల్ లకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది. జగ్గంపేట సర్కిల్ పరిధిలో 15 మంది రౌడీ షీటర్ లను గౌరవ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచి, సత్ప్రవర్తన కోసం బౌండ్ ఓవర్ చేయడం జరిగింది. ఎవరైన రౌడీయిజం సేసిన, శాంతి భద్రత లకు బంగం కలిగించిన, మహిళల పట్ల దురుసుగా, ఇబ్బంది కరముగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

# ఆక్వా రైతులు భారీ ర్యాలీ నిరసన

**– విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి,**
**రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అక్రమ విద్యుత్ వసూళ్లను వెంటనే ఆపాలని, ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు, జనసేన పార్టీ నాయకులు త్సవటపల్లి నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం ఆక్వా రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా ఎక్స్పోర్టర్స్ నియంతృత్వ ధోరణి నశించాలని, రొయ్యలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రొయ్యల మేత తయారీకి వాడే ముడి సరుకుల రేట్లు తగ్గినప్పటికీ రొయ్యల మేతల ధరలు తగ్గించలేదని వాపోయారు. తక్కువ లోడు విద్యుత్తు వల్ల ఆక్వా రంగం నష్టాలకు విద్యుత్ శాఖ కారణంగా నిలుస్తుందన్నారు.

తక్షణమే నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా అమలాపురం పట్టణం క్షత్రియ కళ్యాణమండపంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతులు సోమవారం సమావేశమైన అనంతరం జిల్లా కలెక్టర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆక్వా రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతు నాయకులు రుద్రరాజు నానిరాజు, యాళ్ల వెంకటనందం, వేగి రాజు వెంకటరాజు, త్సవటపల్లి శ్రీనివాసరావు, త్సవటపల్లి మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయం ప్రారంభం



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలో జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సోమవారం సిటిసిఎన్ని కూడలిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉన్న ప్రాంగణంలోని వాణిజ్య గృహసముదాయంలోని పై భాగంలో ఈ కార్యాలయాన్ని పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జోనల్ ఇన్చార్జ్ సాగి కాశీవిశ్వనాథ రాజు, వేటుకూరి సూర్యనారాయణ రాజు, బిజెపి నాయకులు పైడా కృష్ణమోహన్, యెనిమిరెడ్డి మాలకొండయ్య, పైడా భావన ప్రసాద్, దిలీప్ కుమార్ సదనాని, సింగిలిదేవి సత్తిరాజు, కొక్కిలిగడ్డ గంగరాజు, కర్రి సత్యనారాయణ రాజు, రంబాల వెంకటేశ్వరరావు, దొడ్డి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు నోటీసులు...
## స్పందించకపోతే కఠిన చర్యలు తప్పవు

**– కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఏడు పరిశ్రమలు వాటి నీటి వినియోగ చార్జీలు 2019 నుండి నేటి వరకు సుమారు 87 కోట్ల 21 లక్షల 91 వేల రూపాయలు బకాయి ఉన్నం దున వాటికి వాటిని చెల్లించమని గతంలో మార్చి 7వ తేదీన నోటీసులు జారీ చేసినా ఎటువంటి స్పందన లేకపోవడంతో మరలా ఈ రోజు నోటీసులు జారీచేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్, కాకినాడ సి పోర్ట్, జిఎంఆర్ ఎనర్జీ లిమిటెడ్, ఎవి శశిధర్ అండ్ కో, అశోక ఎంటర్ప్రైజెస్, అంజని ఏజెన్సీస్, అన్నపూర్ణ మెరైన్స్ నుండి సుమారు 87 కోట్ల 21 లక్షల 91 వేల రూపాయలు నీటి వినియోగ బకాయిలు ఉన్నందున వాటిని చెల్లించాలని మార్చి 3వ తేదీన నోటీసులు జారీ చేసినప్పటికీ వారినుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో తిరిగి మరలా సోమవారం నోటీసులు జారీ చేయడం జరిగిందని, వారు దానిపై 15 రోజుల్లోగా స్పందించక పోయినట్లయితే తదుపరి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి హెచ్చరించారు.

## బెల్ట్ షాప్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : తమ ఇంటి ఎదురుగా అక్రమంగా బడ్డీ కొట్టు ఏర్పాటు చేసుకొని, బెల్ట్ షాపు నిర్వహిస్తూ దారి లేకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ తొండంగి మండలం వి కొత్తపేట వాసి జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ తమ ఇంటి ఎదురుకుండా అనసూరి కుమారస్వామి అనే వ్యక్తి అక్రమంగా బడ్డీ కొట్టు నిర్మించి తమకు దారి లేకుండా చేయడమే కాకుండా ఆ యొక్క బడ్డీకొట్టులో అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ అటుగా వెళ్లే వారిని తీవ్ర ఇబ్బందులు గురి చేయడం జరుగుతుందని, దీనిపై ప్రశ్నించినందుకు తమపై దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని, తమకు దారి కల్పించి, న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు.

# గ్రామ సమస్యలపై గ్రామ సభ నిర్వహించిన జగ్గంపేట గ్రామ పంచాయతీ

**- పారిశుద్ధ్య కార్మికులకు ఉగాది కానుకగా నూతన వస్త్రాలు నగదు పంపిణీ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి బచ్చల నాగరత్నం అధ్యక్షతన గ్రామసభను పంచాయతీ సెక్రెటరీ శివ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామీణాభివృద్ధికి పలు అంశాలపై చర్చించి తీర్మానలు చేశారు మొదటి అంశంలో ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంపై చర్చించారు. రెండో అంశం కింద మురుగు కాలువలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘనవ్యర్థాల నిర్వహణపై చర్చించారు. అలాగే మూడో అంశంగా గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు ఇంకుడుగుంతలు, పంటకుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకంపై చర్చించారు. ఉపాధిహామీ పథకంపై అవగాహన గ్రామాల అభివృద్ధిలో కీలకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు తెలియజేశారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు గ్రామసభల ద్వారా ఆమోదం పొందేందుకు ఒకేసారి వీటిని నిర్వహిస్తోంది.

ప్రభుత్వం ఉపాధి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించింది. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద పనిదినాలు కల్పించనున్నారు. అనంతరం ఉగాది పండుగ పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు, 500 రూపాయలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, చెలికాని హరిగోపాల్, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, బద్ది సురేష్, వార్డ్ నెంబర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో జాతీయ క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలో జాతీయ క్షయ వ్యాధి నివారణ పై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోసోమవారం జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం డాక్టర్ సుష్మా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ మీదుగా అలూ ్లరి జంక్షన్, కొంగర వీధి, గాంధీసెంటర్, నూకాలమ్మ గుడి వీధి, శివాలయం వీధి, గ్రామ పురవీదులలో సాగింది.రెండు వారాలకు మించి దగ్గు టీబి కావచ్చు, టీబి వ్యాధి అంతం మనందరి పంతం, టీబి అంటే భయం వద్దు శికిత్స ముద్దు అనే శ్లోకాలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి సుష్మ మాట్లాడుతూ టిబి వ్యాధిగురించి ఎవరు భయపడవద్దని 15 రోజులకు మించి దగ్గు, జ్వరం వచ్చినా బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక పిహెచ్‌సికి వచ్చి వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు.వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ఉచిత మందులు అందజేస్తామన్నారు.అలానే లాగరా యిపి హెచ్‌సి లో డాక్టర్ నాగా ర్జున ఆధ్వర్యంలో, జద్దంగి పిహెచ్‌సిలో డాక్టర్ యామిని ప్రియా ఆధ్వ ర్యంలో క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ పద్మావతి,హెచ్ ఎస్ సుధాకర్, హెచ్‌విలు లక్ష్మమ్మ, రమా బాయ్, ఎంఎల్‌హెచ్‌పి/ సిహెచ్ ఓల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్, ఏఎన్ ఎంలు హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశవర్కర్స్, జిటిడబ్ల్యా ఏహెచ్ బాలురు,ఉపాధ్యా యులు ఉన్నారు. లాగారాయిలో సిహెచ్‌ఓ దైవకృప ంచార్యులు, హెచ్‌ఈసుధాకర్, ఎమ్మెల్ హెచ్‌పి భాగ్యలక్ష్మి, ఎల్ టీలు విశ్వరెడ్డి, నాగేశ్వరరెడ్డి, స్టాఫ్ నర్స్ సుబ్బలక్ష్మి, ఫార్మసిస్ట్ దీపిక, ఎంఎన్‌ఓగోపిరెడ్డి, ఎఫ్‌ఎన్‌ఓ భవాని,ఆశవర్కర్లులుసూర్యకుమారి,అమ్మాజీ పాల్గొన్నారు.

# నేడు సహాయ పర్యావరణ ఇంజనీర్లు పోస్టుల భర్తీకి కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఈనెల 25వ తేదీ మంగళవారం సహాయ పర్యావరణ ఇంజనీర్లు పోస్టుల భర్తీకి కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు రాత పరీక్ష నిర్వహణ కొరకు సన్నద్ధత ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు సహాయ లైబ్రేరియన్ పోస్టులు సహాయ పర్యావరణ ఇంజనీర్లు, ఎనలిస్ట్ గ్రేడ్ -2 పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వానించగా జిల్లా నుండి కేవలం సహాయ పర్యావరణ ఇంజనీర్లు పోస్టులు కొరకు మాత్రమే 340 మంది దరఖాస్తు చేసుకు న్నట్లు తెలిపారు జిల్లాలో కేవలం సహాయ పర్యావరణ ఇంజనీర్ పోస్టుల కొరకు 340 మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించి ఉండగా వీరి యొక్క కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష నిర్వహణ కొరకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన అసిస్టెంట్ లైబ్రేరియన్, ఎనలిస్ట్ గ్రేడ్ 2 పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కేటగిరీలలో అభ్యర్థులు ఎవరు దరఖాస్తు చేసి ఉండలేదని ఆమె స్పష్టం చేశారు కాట్రేనకోన మండలం చెయ్యేరు గ్రామంలో ఉన్న శ్రీనివాసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీ 165 మంది అభ్యర్థులు రాత పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండో పరీక్ష కేంద్రంగా బోనం వెంకటాచలమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ భట్లపాలెం నందు 175 మంది అభ్యర్థులు కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ మంగళవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయంగా నిర్ధారిం చారన్నారు. సమన్వయ అధికారులుగా జీవి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం ఎం బి ఆలీ ఉప తాసిల్దార్లను నియమించడం జరిగిం దన్నారు. పోలీస్ శాఖ వారు రెండు పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల పర్యవేక్షణ పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ షాపులను మూసి వేయిం చాలని ఆదేశించారు మున్సిపల్ కమిషనర్ వారు బివిసి కళాశాల వద్ద పారిశుధ్యం త్రాగు నీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వారు చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల వద్ద పారిశుధ్యం త్రాగు నీటి వసతులు కల్పించాలన్నారు. ఏపీ ట్రాన్స్పోర్ట్ వారు సీసీ కెమెరాల పరివేక్షణకు గాను మరియు ఇతర వసతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రాథమిక చికిత్స కేంద్రాలు రెండు చోట్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలకు అభ్య ర్థులు రాకపోకలకు వీలుగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారి కె.భాస్క రరావు, డిఎంహెచ్వో డాక్టర్ ఎం.దుర్గారావు, దొర, మున్సిపల్ కమిషనర్ కే.వి.వి.ఆర్.రాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా సంస్థకు గిన్నిస్ రికార్డులో స్థానం

**- అభినందించిన జిల్లా కలెక్టర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు "వావ్ జెని" ఆన్‌లైన్ యాప్ ద్వారా లక్ష్యానికి మించి ఉత్పత్తులు విక్రయించినందుకు మెప్మా సంస్థ గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదించింది. ఈ నేపథ్యంలో సోమవారం కాకినాడ జిల్లా మెప్మా పీడీ బి.ప్రియంవద కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక్కరోజులో లక్షకు పైగా ఉత్పత్తుల విక్రయించి గిన్నిస్ రికార్డు సాధించిన మెప్మా పీడీని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామంటూ మోసంపై ఫిర్యాదు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటూ నమ్మబలికి డబ్బులు కాజేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ ప్రతిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామస్తులు బొడ్డు వరలక్ష్మి జిల్లా ఎస్పి కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు బొడ్డు గంగరాజు వరలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఖాళీగా ఉన్న తమ కుమారుడు రమేష్ కుమార్‌కి ప్రభుత్వ ఉద్యోగ ఇప్పిస్తామంటూ గొంప రామకృష్ణ అతని భార్య గొంప దుర్గా ప్రవీణలు తమ వద్ద నుండి సుమారు నాలుగున్నర లక్షల రూపాయలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆ యొక్క సొమ్ము ఉద్యోగం నిమిత్తం ఏలూరుకు చెందిన పళ్ళ యేసు సంతోష్ కుమార్ లకు ఇవ్వాలని తీసుకున్నారన్నారు. తమ కుమారుడికి ఎటువంటి ఉద్యోగం ఇప్పించకుండా తమను మోసం చేసి డబ్బులు కాజేసారని, ఆ యొక్క డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే కాలయాపన చేస్తూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమ సొమ్ములు కాజేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమ సొమ్ములు తమకు తిరిగి ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కోసమే పి4 సర్వే...



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం (పి4)తో ప్రతీ ఇంటికి అభివృద్ధి, ప్రతీ జీవితానికి ప్రగతి, స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పి4 సర్వే చేపట్టినట్లు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీ విద్య అన్నారు. సోమవారం సామర్లకోట పట్టణంలోని గోలివారి వీధి 9వార్డు సచివాలయంలో ప్రజలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పి4 సర్వే ద్వారా గుర్తించిన పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పన చేస్తుందన్నారు.

ప్రభుత్వం కల్పించే పేదరిక నిర్మూలన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, సచివాలయం సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.